

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 10 జనవరి 2026 పేజీలు 8

# ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించాలి



## ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజలకు సురక్షతమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా ఆహార భద్రత అధికారులు హొటల్లు, దాబాలు, తినుబండారాలు, ఆహార ఉత్పత్తుల కేంద్రాలపై విస్తృత తనిఖీలు, దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు . శుక్రవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత అధికారులు జిల్లాలోని అన్ని పాంశాలలు, హాస్టళ్లు,అంగన్వాడి కేంద్రాలు ,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల నుండి ఆహార శాంపిల్లు సేకరించాలని ఆదేశించారు. కాంట్రాక్టు కాటరింగ్ ఉన్న ప్రతి సంస్థ నుండి ప్రతినెల ఒకసారైనా శాంపిల్లు సేకరించాలని ,ఆహార నాణ్యత ,పౌష్టికాహార విలువలను తనిఖీ చేయాలన్నారు. ఒకవేళ ఎవరైనా కల్తీ ఆహారం అమ్ముతున్నట్లయితే కేసులు నమోదు చేయాలని చెప్పారు. ప్రజలు కల్తీ ఆహారం వల్ల అనారోగ్యం పాలు కాకుండా ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. అలాగే అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్సులు జారీ చేయాలని,మే చివరి నాటికి జిల్లాలోని అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ సర్టిఫిట్ కలిగి ఉండేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ ధ్రువపత్రం జారీ విషయమై ఎంఈఓ లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల తో సమావేశం నిర్వహించి దరఖాస్తు, శిక్షణ ఇవ్వాలని, కాంప్లెక్స్ హెచ్ఎంలు హెడ్మాస్టర్లకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే రహదారి 65 జాతీయ రహదారిపై ఉన్న హొటల్లు ,దాబాలను ఆకస్మిక తనికీలు, దాడులు నిర్వహించి ఆహారాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. ఇది వరకు కేసులు నమోదు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని, పాఠశాలల్లో ఆహార వస్తువుల భద్రత, నిలువ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, కల్తీ ఆహారంపై ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తో పాటు, ఏరియా ఆసుపత్రుల లో, సంబంధిత సూపరింటిండెంట్లు, అందరితో కలిపి నెలకు ఒకసారి విధిగా సమావేశాలు నిర్వహించాలని, అలాగే జిల్లా జైలులో సైతం ఎఫ్ ఎస్ ఐ లైసెన్స్ ఇవ్వాలని అన్నారు. సంక్రాంతి ని దృష్టిలో ఉంచుకొని 65వ జాతీయ రహదారిపై హొటల్లు, దాబాలలో నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసే విధంగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.స్తినివాస్, అదనపు ఎస్పీ రమేష్,అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,సంక్షమ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

### భూభారతిలో పెండింగ్ దరఖాస్తులను

# పరిష్కరించాలి




**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భూభారతి లో పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శుక్రవారం బీబీనగర్ లో తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. మండలం లోని ఒక్కో గ్రామం వారీగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను ఎలా పరిష్కరించాలనే విషయాలపై కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తిరస్కరించినట్లైతే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. చిన్నచిన్న కారణాలతో అర్జీలను తిరస్కరించకూడదని, అర్హులైన వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యనికి అనుగుణంగా పని చేయాలని హితవు పలికారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా, పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ శ్యాం సుందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు క్షేమంగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు క్షమంగా రాకపోకలు సాగించుటకు పారిశ్రామికవాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలలోలేదా అవసరం ఉన్నంతవరకే రాకపోకలు సాగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ వి సి హాల్ నుండి జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్ తో కలిసి సిమెంట్ కంపెనీ, రైస్ మిల్లర్స్, లారీ ఓనర్స్ ప్రతినిధులతో వెబ్ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ఉవిజయవాడ జాతీయ రహదారిఉ65 పై హైదరాబాద్నుండి ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు ఆంధ్రకు రాకపోకలు సాగిస్తున్నందు వలన, తేలికపాటి వాహనాల రాకపోకలు గణనీయంగాపెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను, ట్రాఫిక్ రద్దీని నివారించుటకు మరియు పండుగ కాలంలో వాహనాలు సాఫీగా ప్రయాణిం చుటకు హైవేపై భారీ లోడ్ వాహనాల రాకపోకలను తగ్గించలన్నారు. లారీ ఓనర్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్లు, సిమెంట్ కంపెనీ ప్రతినిధులు వారి యొక్క ఉత్పాదనలనుఎగుమతిదిగుమతులను పురస్కరించుకొని జనవరి 10నుండి 18 వరుకు లారీలు, ట్రక్కులు ఇతర భారీవాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలలోరద్దీ తక్కువ ఉన్న రూట్లో వెళ్లాలని అవసరముని బట్టి తగ్గించుకోవాలని అవసరమైన సరుకులు అత్యవసర సరఫరాలను తరలించే క్రమంలో సంబంధిత పోలీస్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సంబంధిత అధికారుల నుండి తగిన అనుమతి పొందిన పక్షంలో మినహాయింపు ఇవ్వబడుతుందని కలెక్టర్ తెలిపారు.

# వ్యవసాయ శాఖ పరువు తీస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి

**క్లస్టర్ రైతులను వేధిస్తున్న ఏఈఓ తీరుపై ప్రజలు ఆగ్రహం**
**ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. అని బెదిరింపులు**
**కౌలు సర్టిఫిట్ ఇవ్వడంలో రాష్ట్రంలోనే లేని రూల్**
**నిబంధలను తుంగలో తొక్కి వ్యవహరిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి**
**ఏవో విధులను నిర్వహిస్తున్న ఏఈఓ**
**ఏవో లాగిన్ పై పనులు..తన తీరుతో రైతులకు తీవ్ర ఇబ్బందులు**
**వేలపాళా లేని విధుల నిర్వహణ**



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొరటికల్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) రైతులకు అందుబాటులో లేకుండా, ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాడని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనపై అధికారుల అండదండలతో మండల పరిధిలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తీవ్రఆరోపణలు వినిపిస్తున్నాయి.రైతులు ఫోన్ ద్వారా తమ సమస్యలు చెప్పేందుకు ప్రయత్నిస్తే స్పందించకపోవడం,తిరిగి కాల్‌చేసినా బెదిరింపులకుపాల్పడటం జరుగుతోందని ఆరోపిస్తున్నారు.కొరటికల్ పరిధిలోని చొల్లేడు, చీకటి మామిడి, కొరటికల్ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారిపై తప్పినకొద్దీఆరోపణలు కూడా బయటపడుతున్నాయి. ముఖ్యంగా కాటన్ పంట సర్టిఫిట్ కోసం రైతులను రోజుల తరబడి తిప్పించుకుంటున్నట్లుగా క్లస్టర్ గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తను పనిచేసేది కొరటికల్ లో అయినప్పటికీ మునుగోడు లోనే ఎక్కువ సమయం గడుపుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం తర్వాత విధులకు హాజరై తిరిగి వెంటనే వెళ్లి పోతాడని రైతులకు అందుబాటులో ఉండటం లేదని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.ప్రత్యేకించి కౌలు సర్టిఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు (మిగితా 2వ పేజీలో)

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః** యాదాద్రి శ్రీ లక్ష్మనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊశీజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 15,10,240/-

## వ్యవసాయ శాఖ పరువు తీస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి

### (మొదటిపేజీ తరువాయి)

వాపోతున్నారు. కౌలు సర్టిఫికేట్ కోసం పట్టాదారు రైతు ప్రత్యక్షంగా ఉండవలసిన అవసరం లేకున్నా కచ్చితంగా ఉండాలని రాష్ట్రంలోనే లేని నిబంధనను పెడుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, చంటి పిల్లల తల్లులు రాలేని పరిస్థితి ఉన్నా కూడా మొండిగా వ్యవహరిస్తున్నాడని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓటిపి కొట్టి సదరు పట్టాదారు రైతుతో మాట్లాడితే సరిపోతుందని ఉన్నతాధికారులు చెప్పినప్పటికీ వినకుండా దాబాయిస్తున్నట్లు క్లస్టర్ పరిధిలోని రైతులు ఆరోపిస్తున్నారు. ఒకసారి ఒక కార్యాలయానికి వెళ్లమని, అక్కడికి వెళితే ఇక్కడ లేనని ఇంకో దగ్గర ఉన్న అంటూ చెప్పడంపై రైతులు మండి పడుతున్నారు. ఈ దాటవేత ధోరణి వల్ల రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, రైతులు మానసికంగా,ఆర్థికంగా నష్టపోతున్నారని అంటున్నారు.ఇంకా ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే కౌలు రైతుల్లో ఉన్న వృద్ధులు, చిన్న పిల్లల తల్లులు అన్న కనీస మానవతాదృష్టికూడా లేకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గట్టిగా తమ సమస్యలు చెప్పిన రైతులను పోలీసులకు చెబుతా అంటూ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.పై అధికారుల అండతోనే ఏఈఓ ఇష్టారీతిన వ్యవహరిస్తూ ఏవో లాగిన్ పనులు చేస్తూ, నిబంధనలను పక్కనపెట్టి వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ శాఖ రైతుల మేలు కోసం ఉండాల్సిన సమయంలో, ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఇలావ్యవహరించడంవల్ల వ్యవసాయశాఖకే చెడ్డపేరు వస్తోందని మండల రైతులు మండిపడుతున్నారు. తమ ఇబ్బందులను పట్టించుకోవడం లేదని సదరు ఏఈఓ ను ప్రశ్నిస్తే పోలీసులతో చెబుతానని బెదిరిస్తున్నాడని వాపోతున్నారు. తనకు ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయని ఎవరు ఏమి చేయలేరని నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నాడని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. పోడు భూముల వివరాలతో పాటు నమోదు కాని పోడు భూముల వివరాలు సైతం మండల వ్యవసాయ అధికారి లాగిన్ లో నమోదు చేస్తుండటం పట్ల అధికారుల అండ దండలు ఉన్నట్టుగా స్పష్టం అవుతుంది. ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి విధులు ఒకచోట ఉంటే మరొక చోట విధులు నిర్వహించడమే కాకుండా సమయపాలన కూడా పాటించకపోవడం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి పై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఏఈఓ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి విధులనుంచి తొలగించాలని రైతులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.. సదరు వ్యవసాయ విస్తరణ అధికారి రైతులతో ఆగ్రహంగా మాట్లాడుతున్న పలు వీడియోలు రైతుల వద్ద ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అతని తీరుపై ఎవరికి చెప్పుకోవాలో తెలియక క్లస్టర్ పరిధిలోని రైతులు తమలో తామే మదన పడుతున్నట్లు పలువురు రైతులు సన్నిహితుల దగ్గర వాపోతున్నట్లు తెలుస్తోంది.

## ఘనంగా సంక్రాతి వేడుకలు




**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ లోని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో శుక్రవారం రోజున సంక్రాతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి భోగి మంటలు వేశారు. బాలికలు వివిధ రంగు రంగుల రంగవల్లులతో పాఠశాల ఆవరణంలో సందడి చేశారు. వివిధ సంక్రాంతి నృత్యాలతో సందడి చేశారు. కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ డైరెక్టర్ రొండి వెంకన్న మాట్లాడుతూ సంక్రాంతి ప్రత్యేకంగా రైతుల పండుగ ,రపల్లెల పండుగ అని అన్నారు. ఈ పండుగ 3 రోజులు భోగి, మకర సంక్రాతి, కనుమ పండుగ జరుపుకోవడం విశేషం. ప్రజలందరికీ సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జ్ ఉపాధ్యాయులు కడారి స్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, బుషిపాక నరేష్, చంద్రకళ, రమాదేవి, జిని, హసీనా, దివ్య, జ్యోతి, అఖిల, రేణుక, నవీన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## లప్ప నాయక్ తండా వాసులను ఆదుకోవాలి



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండా వాసులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామ ఉప సర్పంచ్ ధీరావత్ లక్ష్మ బిచ్యా నాయక్ అన్నారు. గ్రామంలో సుమారు 267 కుటుంబాలకు ప్లాట్లు రావాల్సి ఉందని అన్నారు. మా కుటుంబాలన్నింటికీ పూర్తిస్థాయిలో ప్లాట్లు ఇప్పించాలని అన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన 120 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పరిహారం ఇప్పించాలని కోరారు. బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురికానున్న లప్ప నాయక్ తండ వాసులకు దాదర్ పెల్లి వద్ద కేటాయించిన ప్లాట్లలో పనులు పూర్తి కాలేదని అన్నారు. మధ్యలోనే పనులను ఆపడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. అక్కడికి ప్లాట్లలో సివిల్ డ్రైనేజీ ఇతర అన్ని రకాల పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఆమె కోరారు. సుమారు 700 వరకు జనాభా కలిగిన లప్ప నాయక్ తండ గ్రామస్తులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఈ మేరకు ఇప్పటికే ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేను కోరామని తెలిపారు. తండావాసుల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు వారి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత అన్నారు.శుక్రవారం బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరిశీలించిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు.అదే విధంగా పూర్తి చేసిన వెంటనే డబ్బులు మీ ఖాతాలో జమ అవుతాయన్నారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి మీ గ్రామంలో ఇప్పటి వరకు మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు.

## డిగ్రీ ఫలితాలలో భారతి కళాశాల విజయభేరి




**చింతపల్లి, మేజర్ న్యూస్:** మహత్మగాంధీ యూనివర్సిటీ ఇటీవల ప్రకరించిన సెమిస్టర్-1,3,5డిగ్రీ ఫలితాలలో భారతి డిగ్రీ కళాశాల (మాల్) విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.బి.జెడ్.సి ఫైనల్ ఇయర్ ఎరుకలి .రేణుక 9.60/10 జీపిఎ, బీ.కమ్ ఫైనల్ ఇయర్ ఈరమల్ల .బిందు 9.12/10 జీపిఎ, ఎం.పీ.సి.ఎస్ ఫస్ట్ ఇయర్ కప్పాటి. సాయిప్రియ 9.08/10 జీపిఎ , ఎం.ఎ సి.ఎస్ సెకండ్ ఇయర్ ఇటుకల. చందన 9.0/10 జీపిఎ , బీ.కమ్ ఫస్ట్ ఇయర్ బాస.మనీష 9.0/10 జీపిఎ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధిం చిన విద్యార్థులను భారతి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ , అండ్ ప్రిన్సిపాల్ సూదిమోని. హన్మంతు యాదవ్ , వైస్ ప్రిన్సిపాల్ కడారి. ఆంజనేయులు , డైరెక్టర్ ధనలక్ష్మ, అధ్యాపకులు విద్యార్థులకు శాలువా కప్పి అభినం దనలు తెలియ చేశారు.'ఉత్తమ ఫలితాలకు ఉత్తమ వేదిక భారతి కళాశాల" అని పన్నెడు వసంతాల నుండి జిల్లా స్థాయిలో విద్యార్థులు ర్యాంకులు సాధించడం జరుగుతుంది అని భారతి కళాశాల ప్రిన్సిపాల్ హన్మంతు యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఏసీబీకి చిక్కిన గ్రామ కార్యదర్శి



**తుంగతుర్తి, మేజర్ న్యూస్ః** తుంగతుర్తి మండల పరిధిలోని గానుబండ పంచాధి కార్యదర్శి ఓ వ్యక్తి ఇంటి నిర్మాణ పర్మిషన్ కోసం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్న సంఘటన శుక్రవారం గానుగ బండ గ్రామంలో చోటు చేసుకుంది తుంగతుర్తి మండలం గానుబండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి పరిమిషన్ కోసం రూ.6000 లంచం అడుగు తున్న ట్లుగా ఫిర్యాదు మేరకు రూ.6వేల లంచం సెక్రటరీ బర్పటి కృష్ణ ఉదయం 11గంటలకు అడగగా, సదరు వ్యక్తి డబ్బు ఇస్తుండగా అతను ఏసీబీ అధికారు లను సంప్రదించడంతో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంపై ఉమ్మడి నల్గొండ జిల్లా ఏసీబీ డిఎస్పి జగదీష్ చంద్ర తో పాటు అధికారులు. అధికా రులు దాడులు చేశారు. ప్రస్తుతం కుక్కడం గ్రామంలో ఇంటి వద్ద ఆఫీసుల్లో సోదాలు జరిపి, కృష్ణను కోర్టులో హాజరు పరుచ నున్నట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో పత్రికలు కీలక పాత్ర

**చింతపల్లి, మేజర్ న్యూస్:**

ప్రజాస్వామ్యంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని పాలెం తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేనావత్. దశరథ నాయక్ అన్నారు.శుక్రవారం సూర్య దినపత్రిక క్యాలెండరు ను పాలెం తండా గ్రామంలో ఆవిష్కరించారు. సెక్రటరీ బాలు, రాజేష్ తదితరులు ఉన్నారు.



సూర్య



# నోరు అదుపులో పెట్టుకోకుంటే మీ ఇంటిని ముట్టడిస్తాం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ :**నోరు అదుపులో పెట్టుకోకుంటే దిష్టిబొమ్మ దహనం చేసినం అని తర్వాత మీ ఇంటిని ముట్టడిస్తాం అని సూర్యాపేట జిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర రైతు సంక్షమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిలి శివ చరణ్ రెడ్డి ల ఆదేశానుసారం కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. మీ బలుపు మాటలు తగ్గించుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. మీరు ఇదే విధంగా మాట్లాడితే మీకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. రాహుల్, రేవంత్ రెడ్డి కలిసి మీ నాన్నను ఫామ్ హౌస్ లో కూర్చోబెట్టిన మీకు ఇంకా సిగ్గు రాలేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామస్థాయి నుండి నేడు ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కుమ్మ రికుంట్ల వేణు, నాగుల వాసు కొండపల్లి దిలీప్ రెడ్డి, బొడ్డు సాయి, జావిద్ బేగ్, మాజీ కౌన్సిలర్లు జహీర్, మామిడి గౌరయ్య, గండూరి రమేష్, సుధాకర్, అశోక్, కోల నాగరాజు, సమీర్,పంతంగి దశరథ, గడ్డం వెంకన్న, ఆలేటి మాణిక్యం, మల్లె పాక అనిలు, సిరివెళ్ల శబరి, అనంతుల నాగరాజు, డి ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**చివ్వేంల,మేజర్ న్యూస్:**చందుపట్ల గ్రామంలో ఎస్సీ కులస్తులకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించినవారిపై చర్యలుతీసుకోవాలని ఎమ్మార్పీఎస్గ్రామశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. మల్లెల భద్రయ్య నుండి 2000 సంవత్సరంలో ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసి 160 మందికి 90 గజాల చొప్పున ప్లాట్లు పంపిణీ చేశారు. దాంట్లో 14 ప్లాట్లు మిగిలాయి 2022 సంవత్సరంలో గ్రామపంచాయతీపాలకవర్గం 900 గజాల స్థలాన్ని ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి కేటాయిస్తూ తీర్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 16 లక్షల రూపాయలతో భవన నిర్మాణానికి టెండర్ పిలవగా ఒక కాంటాక్ట్ దక్కించుకొని నిర్మాణ పనులు ప్రారంభించారు.పిల్లర్ గుంతలుతీసి మెటీరియల్ తోలారు పాత ధరలకు గిట్టుబాటు కావట్లేదు అని కొత్త ధరలు వచ్చాక నిర్మాణం చేపడతామని పనులు ఆపారు. ఆ సమయంలో మా గ్రామానికి చెందిన సిద్ధోజు రమేష్ అనే వ్యక్తి ఆ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. కావున ఈవిషయమై సమగ్ర విచారణ చేసి మా కులానికి కేటాయించిన స్థలాన్ని ఆక్రమణ గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ తరపున కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో యాతా కుల రఘు, యర్ర నారాయణ, యర్ర కృష్ణ, బొడ్డు రాకేష్, భాషిపంగు అశోక్, పాల్గొన్నారు.

## కాంతారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



**మునగాల మేజర్ న్యూస్:** మునగాల పరగానసిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఉప్పుల కాంతారెడ్డి కమ్యూనిస్టు పార్టీకి అందించిన సేవలు మరువలేనివని సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు గడ్డం వినోద్,కిన్నెర వెంకన్న అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అండర్పాస్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నందు కాంతారెడ్డి మూడవ వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తుదిశ్వాస విడిచే వరకు పార్టీ ప్రజాసంఘాల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. మునగాల పరగణాలో కమ్యూనీష్టు పార్టీ చరిత్రను అజేయంగా నిలిపారని గుర్తు చేశారు.సుమారు ఆరు దశాబ్దాల పాటు పార్టీకి అంకితమై పనిచేశారని చెప్పారు.ఎన్ని నిర్బంధాలు ఎదురైనప్పటికి మొక్కపోని ధైర్యంతో ఎత్తిన పార్టీజండాను దించకుండా ముందుకు సాగారని గుర్తుచేశారు.పార్టీ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుల ుగా, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా,పార్టీ కోదాడ డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేశారని చెప్పారు,పదిసంవత్సరాల పాటు మునగాల సర్పం చ్గా, ఇరవై సంవత్సరాలు మునగాల సింగిల్ విండో చైర్మన్ గా,ఐదుదశాబ్దాల పాటు మునగాల లిఫ్టు చైర్మెన్ గా పనిచరని తెలిపారు.ఆయన ఆశ య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిఎసి ఎస్ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయ ణ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అద్యక్ష లు ఉడుం కృష్ణ,సిపిఐ నాయకులు సిహెచ్ సీతారాం, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డు మెంబర్లు దేవరం శ్రీనివాస రెడ్డి, వల్లోజు వసంత కుమార్, ఏఐ ఎస్ ఎఫ్ నాయకులు జి శివ, ఎం యశ్వంత్, ముస్తఫా, సిపిఎం నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, ఇటికాల వెంకయ్య,గడ్డం వెంకన్న, గడ్డం లింగయ్య, తదితరులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మునుగోడు నియోజకవర్గంలోనే వెనుకబడి ప్రాంతంగా మర్రిగూడ నాంపల్లి మండలాలు ఉన్నాయి. ఇక్కడి ప్రాంత వాసులతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేద విద్యార్థులు పదవ తరగతి పూర్తయి ఇంటర్మీడియట్ విద్య కోసం ప్రైవేట్ కళాశాలలకు వెళ్తున్న పరిస్థితి చూసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్రిగూడ మండల కేంద్రంతో పాటు నియోజకవర్గంలో మండలానికి ఒక ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వకళాశాల ఏర్పాటుచేస్తే మండలంలో నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి అనుకూలంగా ఉంటుందనిరిప్రజెంటేటివ్ ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని గ్రామసర్పంచ్ యరగాని రాధానాగరాజు తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,పద్మ, ఉపాధ్యాయులు నూతనంగా గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఎరగని రాధా నాగరాజు,ఉపసర్పంచ్ గడ్డం నాగయ్యలను వారు శాలువా, పూలమాలలతో సన్మానించారు సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాధానాగరాజు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి, పదవ తరగతి ఫలి తాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనంతరం రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. మండల కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్ నందు నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులకు, సంక్రాంతి పండుగ సందర్భంగా కిట్టును గ్రామపంచాయతీ కార్మికులకు గురువారం నాడు గురువారం నాడు వీరేశం చేతుల మీదుగా అందజేశారు.నార్కట్ పల్లి మండలంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వేముల వీరేశంమాట్లాడుతూ. అభివృద్ధి పనుల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతోపాటు, విద్యా వాతావరణాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టుసత్తయ్య, నరసింహ గౌడ్ పాల్గొన్నారు.

## శంకర్ నాయక్‌కు శుభాకాంక్షలు



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్ :** తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికై హైదరాబాదులోని గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజక వర్గం మాడుగులపల్లిమండలం తోపు చర్ల గ్రామపంచాయతీ కి చెందిన సీని యర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డా ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు అభిమానులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ కుడా ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎఐసిసి జనరల్ సెక్రటరీ ప్రత్యేక పూజలు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని ఎఐసిసి జనరల్ సెక్రటరీ, కాంచీపురం మాజీ ఎంపీ విష్వనాథన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దర్శన కార్యక్రమంలో ఆలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వేదపండపంలో, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షంతలు అందజేశారు. వీరు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలని ఈ సందర్భంగా వీరు ఆకాంక్షంచారు.అనంతరం బీర్ల అయిలయ్య స్వగృహంలో విష్వనాథన్ కి కుటుంబ సభ్యులతో కలిసి సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ గెలవదని అర్థం అయిందని అందుకే రాష్ట్రం లో రాక్షస పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సూర్యాపేట నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును ఎండగట్టిన మాజీమంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ధ్వజమేత్తారు. రాష్ట్రం లో అందుకే అడూ అదుపు లేనిపాలన సాగిస్తుందన్నారు. ఎట్లున్న రాష్ట్రం ఎట్లాయితుందో చూస్తు న్నారు కదా అన్నారు. సిఆర్ పదేండ్ల పాలనలో ఎంతో అభివృద్ధి జరిగింద న్నారు. ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎంతో ఆగమైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు దోచుకోవడం తప్ప అభివృద్ధి పట్టదన్నారు. సాగునీరే కాదు.. తాగు నీరు కూడా సక్కగ ఇస్తలేరని పేర్కొన్నారు. ఇచ్చిన హామీల మాట దేవుడెరుగు.. సిఆర్ ఇచ్చినయే అందుతలేవంటున్నారు. పెంచుతామన్నా పెన్షన్లు ఇంకా ఎన్నడు పెంచి ఇస్తారన్నారు. ఆడబిడ్డల పెండ్లిళ్లకు సిఆర్ పెట్టిన లక్ష తో పాటు తులం బంగారం ఎప్పుడిస్తరని డిమాండ్ చేశారు. ఆడపిల్లలకు, మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఎటు పోయినయ్ అన్నారు. ఇప్పుడు జరిగే ఎన్నికలల్ల ఏ మొఖం పెట్టుకుని ఓట్లడుగుతారన్నారు. కాంగ్రేసోళ్ళు ఇండ్ల ముందుకు వచ్చినప్పుడు ప్రజలే నిలదీయాలన్నారు. రెండేళ్లు ఓపికపట్టుకుంటే వచ్చేది మల్లా సిఆర్ ప్రభుత్వమే అని జోస్యం చెప్పారు. ఎవ్వరూ అధైర్య పడవద్దు.. ఐక్యతతో విజయాలు సాధించుకుందామన్నారు. సమావేశంలో నాయకులు నిమ్మల శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, బిక్షం, రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.సర్పంచ్ ,ఉప సర్పంచ్ లకు ఘన సన్మానంమునుగోడు,మేజర్ న్యూస్:మండలంలోని కాశవారిగూడెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బొల్లం రమేష్ యాదవ్ , ఉప



సర్పంచ్ షేక్ జానీ పాష లను శుక్రవారం గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులను గౌరవించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, పాఠశాలల అభివృద్ధికి గ్రామపంచాయతీ సహకారం అందిస్తామని తెలిపారు.విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతామని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో పంచాయతీ తోడ్పాటు అవసరమని అన్నారు. విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అంశాల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మౌలిక సదుపాయాల మెరుగుదల విద్యార్థుల సౌకర్యాలు, పరిశుభ్రత సమన్వయంతో పనిచేసి గ్రామం అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెన్నగొని ఉమాశంకర్ గౌడ్ ఉపాధ్యాయులు సాదక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ యాకూబ్, షేక్ చోటేమియా, షేక్ సర్దార్, షేక్ కాసిం పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అంగన్వాడీ కేంద్రంలో భోజనం యొక్క నాణ్యతను పరిశీలించారు .తల్లు లకు పోషకాహారం గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పం చ్ బానోతు భూలి వీరన్న ,ఉప సర్పంచ్ మల్లె బోయిన హేమలత, పంచాయతీ కార్యదర్శి నాగరాజు,అంగన్వాడీ టీచర్తునికి సులోచన ,ఆయా కోటమాధవి,గర్భిణీలు ,బాలింతలు విద్యార్థులు భవిత ,అనూష, రమాదేవి, మహేశ్వరి, మౌనిక పాల్గొన్నారు.

## సేవా తత్వంతో ముందుకు పోవాలి



**చివ్వేంల, మేజర్ న్యూస్:** గ్రామంలో ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలని, ప్రస్తుతం ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా సేవా తత్వంతో మాత్రమే ముందుకు కొనసాగుతామని గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో ని గుంజాలూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో భాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జెజ్జాల పిచ్చయ్య చిన్న కుమారుడు జెజ్జాల రమేష్ ను పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి రమేష్ కుటుంబానికి రూ. 10వేల రూపాయల ఆర్ధిక సహాయం చేశారు. ఆ నగదును గ్రామ సర్పంచ్ చేతుల మీదిగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మెరుగైన వైద్య సేవల కోసం తమ వంతుగా సహాయం చేస్తామని అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది అని తెలిపారు. నిరుపేద యువకుడు అనారోగ్యశీ తో ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నాడని తెలిసిన వెంటనే దయా హృదయం తో స్పందించిన శ్రీనివాస్ రెడ్డికి గ్రామ పంచాయతీ తరపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సుంకరి ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య, వార్డ్ మెంబర్ బొల్లికొండ దుర్గయ్య,నాయకులు బొజ్జ పాపిరెడ్డి,వలిశెట్టి ఆంజనేయులు,కొప్పు భద్రాద్రి, యూత్ సభ్యులు హరీష్,సాయి రామ్, అనిల్, శివ,పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలని, పోటీ తత్వంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని నాగారం సర్పంచ్ మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్లజగదీశ్ రెడ్డి తండ్రి గుంటకండ్ల రామచందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.. గతంలో డిబేట్ పీరియడ్ ఉండేదని, డిబేట్ పీరియడ్ పెడితే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆకలి తీర్చేందుకుగుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం ఉచిత మధ్యాహ్న భోజనం చేయడం జరిగిందన్నారు.. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు పెరుమాళ్ళ యాదయ్య, గుంటకండ్ల వేమన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోరంట్ల నవీన్ కుమార్, అధ్యాపకులు వీడిఎస్ ప్రసాద్, వాసు,గురువయ్య,సైదులు బషీర్,ఉన్నిసా, వెంకట కృష్ణమాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**దేవరకొండ, మేజర్ న్యూస్:** గ్రామీణ యువతను క్రీడల ద్వారా సమర్థవంతమైన నాయకత్వానికి తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో దేవరకొండ నియోజకవర్గ స్థాయి క్రిట్ టోర్నమెంట్ను శుక్రవారం దేవరకొండ బస్టాండ్ సమీపంలోని జడ్పీహెచ్ఎస్ గవర్నమెంట్ పై స్కూల్లో ఎమ్మెల్యే బాలునాయక్, యువ నాయ కులు అభిలాష్ నాయక్ ప్రజా ప్రతినిధులు తో కలిసి క్రిట్ టోర్నమెంటును ఎమ్మెల్యే బాలు నాయక్ లాంఛనంగా ప్రారంభించారు అదేవిధంగా 10 11 12 తేదీలలో డిండి రోడ్ లో ఉన్న గవర్నమెంట్ హై స్కూల్లో కబడ్డీ పోటీలు నిర్వహించబడునని తెలిపారు అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లోని క్రీడాకారులు అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని, యువత శారీరకంగా, మానసికంగా బలపడితేనే సమాజ భవి ష్యత్తు సురక్షతంగా ఉంటుందనే దృక్పథంతో"నేనావత్ అభిలాష్ నాయక్ ఛాలెం జర్ ట్రోఫీ టోర్నమెంట్ దేవరకొండ నియోజకవర్గానికి చెందిన 8 మండలాల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి కబడ్డీ క్రీడాకారులు క్రిట్ క్రీడాకారులు పాల్గొని ప్రథమ, ద్వితీయ, రన్నర్, నగదు ప్రోత్సాహకాలు, బహుమతులు అందుకోవాలని కోరారు

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**మునగాల, మేజర్ న్యూస్ :** మునగాల మండల కేంద్రంలోని ట్రినిటీ పాఠశాల నందు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులు రకరకాల రంగులతో ముగ్గులను వేశారు. సంక్రాంతి పండుగ ను ప్రతిబింబించే విధంగా, గ్రామీణ వాతావరణాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపే విధంగా ముగ్గులను వేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థుల మాతృమూర్తులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జాకబ్ రాజు , కరస్పాండెంట్ వనజ , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు ఆరికట్టాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం పాలెం తండా గ్రామ పంచాయతీలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలు ఆరికట్టాలని, బాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూడాలని, , బాల కార్మిక వ్యవస్థ లేకుండా చూడాలని అంగన్వాడి సూపర్వైజర్ సుగుణ అన్నారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీ గ్రామంలో ఎలాంటి సంఘటన లు జరగకుండా చూడాలని తెలిపారు. గ్రామాలలో బాల్యవివాహాలు జరిగిన ,బాల కార్మికులు ఉన్న, కమిటీ దే బాధ్యతని ఆమె అన్నారు. పై అధికారులు సూచనలు తప్పకుండా పాటించాలని ఆమె ప్రజలకు సూచించారు. మండలంలో ప్రతి గ్రామంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, గ్రామ సర్పంచ్ నేనావత్. లక్ష్మ, నేనావత్. దశరథ, పాలెం తండా ,చౌల తండా గ్రామ ప్రజలు ఉన్నారు.

## ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తాం : వేణారెడ్డి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామంలో మౌళిక వసతులు కల్పిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డు నంద్యాలగూడెంలో మున్సిపల్ నిధులు రూ. 3 లక్షలతో బోరు మోటార్ను ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల స్థానిక నాయకులు మంచి నీటి సమస్యను తీర్చాలని చేసిన విజ్ఞప్తి మేరకు వెంటనే నిధులను మంజూరు చేయించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని అధికారులు త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్ రెడ్డి, ఇందిర, పందిరి మల్లేష్, ఎల్గూరి వెంకటేష్, ఎలగబోయిన మధు, వీరయ్య గౌడ్, కొప్పుల రాంరెడ్డి, ఎడ్ల వెంకన్న, నంద్యాల బిక్షం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రజినికాంత్ రెడ్డి, సత్తిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సన్ని రెడ్డి, ఎడ్ల ఉపేందర్, జంగిలి సైదులు, సింగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** సూర్య తెలుగు దిన పత్రిక నూతనసంవత్సరం 2026 క్యాలెండర్ ను గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సరోజ పావని చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేయాలన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో సూర్య దిన పత్రిక ముందుందన్నారు. బడుగు బలహీన కార్మిక కర్షక సబ్బండ వర్గాల సంక్షేమం, సమస్యల పరిష్కార మార్గం కోసం సూర్య దినపత్రిక అంకితభావంతో ముందడుగు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా సూర్య తెలుగు దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేకరులకునూతన సంవత్సర,సంక్రాంతి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య దిన పత్రిక మిర్యాలగూడ ఆర్ సి ఇంచార్జ్ షేక్ మౌలాలి,మాడ్గులపల్లి మండల నాయబ్ తహశీల్దార్ కత్తుల సైదులు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు షేక్ రసూల్, మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ, మండల సర్వేయర్ రాము, ధరణి ఆపరేటర్ షమీన కంప్యూటర్ ఆపరేటర్ రవితేజ గ్రామ పాలనాధికారులు వడ్డే రామారావు సతీష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**రాజపేట,మేజర్ న్యూస్:** పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివరణపై రైతులు కనీస అవగాహన పెంపొందించుకోవాలని మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి అన్నా రు. మండలంలో ని నెమిల గ్రామంలో పశుగణాభివృద్ధి నల్గొండ పశు సంవర్ధక శాఖ రాజపేట ఆధ్వర్యంలో శుక్రవారం, గర్భకోశ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పులి రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి మాటా డుతూ.. రైతు సోదరులందరూ పాడి పశువులకు ఈనిన తర్వాత తప్పకుండా మూడు నెలలకు కట్టించాలని, జరిగింది.అదేవిధంగా పోషణలో పిండి పదార్థా లు, మాంసకృతులు విటమిన్లు మరియు స్థూల సూక్ష్మ పోషకాలు మినరల్స్ సమతుల్యంగా ఇస్తే పాడిపశువులు సరైన సమయంలో ఎదొకొచ్చి మూడు నెలలు లోపు కట్టే అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది అదేవిధంగా రైతు సోదరులందరూ వందరోజుల ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆవుల,గేదెల పాకలు1 లక్ష రూపాయలు, గొర్రెల మరియు మేకల పాకలు 92 వేలు మరియు కోళ్లపాకలు 2 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకోవాలని రైతు సోదరులకు సూచించడం జరిగింది . అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకు మార్, రఘునాథపురం పశువైద్యాధికారి డాక్టర్ కటకం భాస్కర్, గోపాల మిత్రలు భానుప్రసాద్,మహేష్,సట్టు బాల కిషన్,రామచందర్,శ్రీశైలం మరియు పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష అధ్యయన సందర్శన



**నేరేడుచర్ల మేజర్ న్యూస్:** పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థిని విద్యార్థులు"ప్రత్యక్ష అధ్యయన సందర్శన"లో భాగంగా వికారాబాద్ అనంతగిరి కొండలు, మూసీనది జన్మస్థలం, హైదరాబాదు నందు చార్మినార్, గోల్కొండకోట,నెహ్రూ జూలాజికల్ పార్క్ గండిపేట దుర్గంపేట చెరువులు కేబుల్ బ్రిడ్జి,ఐటీకంపెనీ ప్రాంతాలను రెండురోజులలో సందర్శించారు ప్రధానో పాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ"ప్రత్యక్ష అధ్యయన సందర్శనలు" విద్యార్థుల విద్య,సర్వతోముఖాభివృద్ధికి ఎంతో తోడ్పడుతాయని పిఎం శ్రీ ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఒక చక్కని అవకాశం "ఎక్స్పోజర్ విసిటు అని విద్యార్థులు సద్వినియోగపరుచుకొని ఉన్నతస్థితికి చేరుకోవాలని అన్నారు ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్, ఎం జానకిరాములు వై జానయ్య ఎం మాధవి ఎం యాదగిరి ఎస్కె అఫ్రాన్ తాటికొండ రామ్మూర్తి కట్ల శ్రీనివాస్ రెడ్డి ఎం వినోద్ కుమార్ లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**రాజపేట,మేజర్ న్యూస్:**మండలంలో ని నర్సాపురం గ్రామం లో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య రూపొందించిన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ని గురువారం సర్పంచ్ ఎమ్మా శిరీష నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## రాజపేట ఇంచార్జ్ తహసీల్దార్‌గా ప్రదీప్ యాదవ్



**రాజపేట,మేజర్ న్యూస్:** రాజాపేట ఇంచార్జ్ తహసీల్దార్ గా ప్రదీప్ యాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ అనిత కలెక్టర్ ఆఫీస్ కు బదిలీ కావడంతో ఆలేరులో డిప్యూటీ తాసీల్దార్ ప్రదీప్ యాదవ్ ను ఇంచార్జ్ తహసీల్దార్ గా నియమించారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**చింతపల్లి ,మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామంలో నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ మాచర్ల శ్రీశైలం చేతుల మీదుగా ఆవిష్కరించారు, సర్పంచ్ మాచర్ల శ్రీశైలం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తుంది పత్రికా రంగమే అని అన్నారు, ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారులకు తీసుకు వెళ్లడంలో సూర్య దినపత్రిక ముందుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పగ డాల .వెంకటయ్య, బొల్లగొని. మల్లయ్య, ఎస్కే .గఫూర్ , ముచ్చర్ల .శంకర య్య , బూడిద .శ్రీశైలం , వడ్డేపల్లి. వెంకటయ్య , అఫ్రోజ్ ఖాన్ , ఉడతల .అబ్బి, మద్దెల. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**చింతపల్లి, మేజర్ న్యూస్ :**అయ్యప్ప స్వాములు మహాపాదయాత్ర చేసి 36 రోజుల తర్వాత తిరిగి ఇంటికి వచ్చిన సందర్భంగా చింతపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి ఎక్స్ రోడ్డు మహాత్మ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా సన్మానం చేశారు. చింతపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామ సర్పంచ్, అయ్యప్ప స్వాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అక్కడినుండి శిరిడి సాయి సన్నిధి వరకు స్వాములు పాద యాత్ర చేశారు. గోశాల లో గోమాతను దర్శించిన అనంతరం సాయి మంది రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయిబాబా ఆశీస్సులు తీసుకున్నారు. చింతపల్లి శిరిడి సాయి ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి.ధనుంజయ శబరిమల మహా పాదయాత్ర చేసిన స్వాములను శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు ఇడుకుల్ల.భరత్ స్వామి, మహేష్, శివ, రాధాకృష్ణ, వెంకటేష్ , శ్రవణ్ , శంషాబాద్ నామ. శ్రీకాంత్ గురు స్వామి, సురేష్, దేవేందర్ గురుస్వామి ,ఇబ్రహీంపట్నం ,మాల్ అయ్యప్ప మహా పాదయాత్ర చేసిన స్వాములు, చింతపల్లి గురుస్వాములు రాములు, గోవింద గిరి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వంద నపు.ఆంజనేయులు , ఊరే.సురేష్, కొరివి .యాదగిరి , సాయి ట్రస్ట్ సభ్యులు ,అయ్యప్ప ట్రస్ట్ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు భక్తులు ఉన్నారు. సాయి సన్నిధి అయ్యప్ప నామస్మరణతో మారి మ్రోగిపోయింది.

## విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర




**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్ :** నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల విద్యార్థులు బుధవారం పీఎం శ్రీ లో భాగంగా ఇండస్ట్రియల్ ఎక్స్పో జర్ విజిట్( విజ్ఞాన విహార యాత్ర) కోసం పదవ తరగతి,ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులను మాల్ పట్టణంలోని మీ మార్ట్ కి తీసుకు వెళ్ళడం జరిగింది.ఈ యొక్క మార్ట్ ని సందర్శించడం వల్ల విద్యార్థుల్లో వృత్తి విద్యా నైపుణ్యాలు మెరుగుపడతాయి,ఇది పిల్లల భవిష్యత్తుకు తోడుపడుతుందని ఒకేషనల్ ట్రైనర్ బెజవాడ శంకరయ్య అన్నారు.సందర్శనకు సహకరించిన మీ మార్ట్ యాజమాన్యానికి,సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కోటేష్ నాయక్, ట్రైనర్ శంకరయ్య,పిడి శ్రీను నాయక్, ఉపాధ్యాయులు శేఖర్ రాంకుమార్, శేఖర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి కళాశాల పరిశీలన



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి డిప్యూటి సెక్రటరీ భీమ్ సింగ్ విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత పెంచే విషయంపై అధ్యాపకులకు 40 రోజుల యాక్షన్ప్లాన్ తయారుచేసి రాబోయే వార్షిక పరీక్షలకు చదువులో వెనుక బడిన విద్యార్థులను సంసిద్ధం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో రాబోయే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల పరికరాల కొనుగోలు కోసం 50,000/- ప్రభుత్వం నుంచి మంజూరు చేశారని తెలిపారు. ప్రాక్టికల్స్, సి.సి.కెమెరాలు, రికార్డ్స్, స్టడీ అవర్స్,తరగతులను, పరిశీలించారు. ఉపయోగించి మంచి ర్యాం కు సాధించాలి అని సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ, , అధ్యాపకులు,నడింపల్లి వెంకటేశ్వరువిద్యార్థులు పాల్గొన్నారు.

# భవనాల తాజా స్థితిగతులపై సమగ్ర నివేదిక వెంటనే సమర్పించాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రతి శాఖకు సంబంధించిన భవనాల తాజా స్థితిగతులపై సమగ్ర నివేదికను వెంటనే సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లాలోని వార్డ్ ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలోజిల్లాలోని 7మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లతో ప్రస్తుతం వినియోగంలో ఉన్న పాత ప్రభుత్వ భవనాలు, అలాగే ఇటీవల నిర్మించబడిన లేదా అందుబాటులోకి వచ్చిన కొత్త ప్రభుత్వ భవనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి వార్డు పరిధిలో ఏయే శాఖల కార్యాలయాలు పనిచేస్తున్నాయి?, అవి అద్దె భవనాల్లోనా? లేక ప్రభుత్వ భవనాల్లోనా? అనే అంశాలపై వివరాలను సేకరించారు. పాత భవనాల పరిస్థితి, అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు, భవనాల భద్రత, ప్రజలకు అందుబాటు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. అలాగే కొత్త ప్రభుత్వ భవనాల్లోకి మారేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయా? ఎక్కడైనా చిన్నపాటి సమస్యలు ఉన్నాయా ?అనే విషయాలను తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆస్తుల సమర్థ వినియోగమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.అద్దె భవనాల కారణంగా ప్రభుత్వ ఖజానాపై పడుతున్న అదనపు భారం తగ్గించడమే కాకుండా, ప్రజలకు ఒకేచోట అన్ని సేవలు అందేలా ప్రభుత్వ భవనాలను ఉపయోగించుకోవడం అవసరమని స్పష్టం చేశారు.పాత భవనాల్లో మరమ్మత్తులు అవసరమైతే తక్షణమే అంచనాలు తయారు చేసి నివేదికలు పంపించాలని, కొత్త భవనాల్లో విద్యుత్, తాగునీరు, మూత్రశాలలు ఫర్నిచర్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు పూర్తిగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవల అందింపులో ఎలాంటి అంతరాయం కలగకుండా కార్యాలయాల మార్పిడి ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి వార్డు ఆఫీసర్ తన పరిధిలోని పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షంచాలని సూచించారు. గడువులోగా అన్ని కార్యాలయాలు క్రమబద్ధంగా ప్రభుత్వ భవనాల్లోకి మారేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కలెక్టర్ ఏవో అధికారి మోతిలాల్,వార్డ్ ఆఫీసర్లు హాజరయ్యారు.

## ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కనగల్ మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో భక్తులు మొక్కుబడి కళ్యాణాలు నిర్వహించారు. ఆలయం ముందున్న శివుని విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పుల నడుమ ఆలయ ప్రదక్షణలు చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. కోరిన కోరికలు నెరవేరాలని కోరుతూ ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఇది ఇలా ఉంటే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం ఎస్. వెంకటాపురం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ రామాచారి ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు మరియు పొదలను తొలగించే పనులను ప్రారంభించారు.గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్లు , గ్రామములో చెత్తా చెదారం పేరుకుపో వడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిని గమనించిన సర్పంచ్, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాలను శుభ్రం చేయించారు. గ్రామాన్ని సుందరంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## సూర్య పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సామెల్



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్య దినపత్రిక రూపొందించిన నూతన క్యాలెండర్‌ను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు,పాలన యంత్రాంగానికి మధ్య వారధిగా నిలుస్తూ, సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని కొనసాగించాలని సూర్య పత్రికకు సూచించారు.ప్రజల గొంతుకగా నిలిచే విధంగా వార్తల ప్రచురణ జరగాలని, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికలు ముందుండాలని ఆయన ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, సూర్య పత్రిక నియోజకవర్గ ఇంచార్జి సుంకరి సుధీర్,కుంభం సతీష్, శాగంటి రాములు, వీరు నాయక్, కిష్టునాయక్, జె. బాబు, జర్నలిస్ట్ ప్రవీణ్,పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు



**అడ్డ గూడూరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కేంద్రంలోనిషేధిత చైనామాంజాను విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు అడ్డ గూడూరు ఎస్సై వెంక రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలం కేంద్రంలో కిరాణా షాప్ నడుపుతున్న నిమ్మల శ్రీనివాస్ తనకిరాణా షాప్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను అక్రమంగా నిల్వ ఉంచి అమ్ముతున్నట్లు పక్క సమాచారం ఉండడంతో శుక్రవారం ఎస్సై వెంకట్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి అతని కిరణ షాపులో సోదాలు చేసి ప్రమాదాకరమైన చైనా మాంజాతో పాటు,తొమ్మిది మాంజా చక్రిలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం యజమాని శ్రీనివాసు ను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. చైనా మాంజను అమ్మడం గాని నిలువ చేయడం గాని చట్టరీత్య నేరమన్నారు. చైనా మాంజ తయారు లో ప్లాస్టిక్ గాజులు ఇతర సింథటిక్ పదార్థాల మిశ్రమం పూతగా ఉంటుంది అని అన్నారు. ఈ మాంజా కారణంగా ద్విచక్ర వాహనదా రుల మెడలకు, పక్షలకు చుట్టుకొని ప్రమాదాలు తీవ్రంగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. అందుచేత ఈ మాంజాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కిరాణా షాపులలో ఎవరైనా చైనా మాంజాను అమ్మినట్లయితే సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు.

## చైనా మంజాను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకోని గాలి పటాలు ఎగురవేసే సమయంలో ఉపయోగించే చైనా మంజాను విక్రయించిన కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటావని ఎస్ఐ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని గల శివ దుర్గ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చైనా మంజాపై ఆంక్షలు ఉన్నాయని, కావున చైనా మంజను విక్రయించరాదని సూచించారు. ప్రజలు గాలిపటాలను దారాలతో ఎగురవేయాలని కోరారు.

## రసాయన పరిశ్రమ ఏర్పాటు నిలుపుదలపై కలెక్టర్ కు వినతి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి ఆరెగూడెం గ్రామపంచాయతీ లోని జెంటెక్ క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయుచున్న రసాయన పరిశ్రమ నిల్పుదల చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఎన్నపెల్లి ధనలక్ష్మి వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ అనుమతిరసాయన పరిశ్రమ ఏర్పాటు చేయుచున్నారని, ఏర్పా టు వలన గ్రామంలో నివసించే ప్రజల తీవ్ర అనారోగ్యం కలిగి అనారోగ్యం పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఉన్నదని, ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని గ్రామ ప్రజలు ముక్తకంఠంగా కోరారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం నిమ్మల సత్యనారాయణ గంగనబోయిన శ్రీశైలం పల్లె లింగస్వామి గంగనబోయిన వెంకటేశం మునగాల అమరేందర్ రెడ్డి,కందుల శ్రీశైలం, జాల మల్లేష్ యాదవ్ ఆగిరెడ్డి,గంగనబోయిన హనుమయ్య శ్రీనివాస్ రెడ్డి,రాజు,శ్రీశైలం,మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణ్ సింగ్ కు నివాళులర్పించిన మాజీమంత్రి

సూర్యాపేట మేజర్ న్యూస్: సూర్యాపేట మండలం రాజనాయక్ తండ మాజీ సర్పంచ్‌లునావత్ అశోక్ తండ్ర లునావత్ శ్రవణ్‌సింగ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, సర్పంచ్ శాంతాబాయి పాండు నాయక్, మాజీ సర్పంచులు ధారావత్ శంకర్ నాయక్, మోతీలాల్, లునావత్ పెద్ద పాండ్ నాయక్, ప్రశాంత్, రామ్మూర్తి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ లింగ నాయక్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కిషన్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్, వెంకన్న నాయక్, పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



త్రిపురారం, మేజర్ న్యూస్:త్రిపురారం మండల కేంద్రంలో స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగవల్లుల పోటీ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా త్రిపురారం గ్రామ సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ రావడం జరిగింది. ఇట్టి ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బైరం లక్ష్మి కృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి అనగా సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే పవిత్రమైన సమయం,పంటల చేతికొచ్చిన ఆనందాన్ని రైతులు జరుపుకుంటారు,భోగి మంటలతో చలిని తరిమేసి, ముగ్గులు, గంగిరెద్దులతో సంప్రదాయాలు చాటుకుంటారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు మహేష్, వెంకట్, సైదులు, మొయినుద్దీన్,నాగరాజు,అనిల్, ఇంద్రారెడ్డి, కవిత, సరిత,క్రాంతి, మాధవి,జ్యోతి,అనంతలక్ష్మి, మానస,శివకువారి,శ్రీలక్ష్మి, అనురాధ లు పాల్గొన్నారు.

# భూభారతిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భూభారతి లో పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం బీబీనగర్ లో తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. మండలం లోని ఒక్కో గ్రామం వారీగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను ఎలా పరిష్కరించాలనే విషయాలపై కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తిరస్కరించినట్లైతే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. చిన్నచిన్న కారణాలతో అర్జీలను తిరస్కరించకూ డదని, అర్హులైన వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని హితవు పలికారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా, పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, భూభారతి చట్టంలోని నిబంధనలకు




అనుగుణంగా పని చేయాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల తాహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అధికారులకు సన్మానం చేసిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు



**మోట కొండూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి మండల సర్పంచుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ ని ఎంపీడీవో ని స్పెషల్ ఆఫీసర్ ను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరం



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కరుణ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య,కోడలు డాక్టర్ సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి దంత సమస్యలు ఉన్న పిల్లలకు ఉచితం గా వైద్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బానోతు బలి వీరన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూషారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత వైద్యాన్ని అందించినందుకు డాక్టర్ చెన్న కిష్టయ్య, డాక్టర్ సునీత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు బాలయ్య, నాయకులు బాలు యాదవ్, బిజీ మోల్, ఉపాధ్యాయ బృందం,పాల్గొన్నారు.

# ఇన్‌ఛార్జ్ ఎంఈఓ గా సత్యనారాయణ



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూరు మండల నూతన ఇంచార్జ్ విద్యాధికారిగా బుజిలాపురం జడ్.పి.హెచ్.ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మనరసింహారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, చేతరాశి అంజయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు సన్మానించారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**రాజపేట,మేజర్ న్యూస్:** మండలంలో ని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఐఎన్‌టియుసి–327 యాదాద్రి భువనగిరి జిల్లా ట్రెజరర్.ఇంజ మహేష్ జన్మదిన వేడుకలు. శుక్రవారం కాల్వపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజ నరసయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో,రే నోవా హాస్పిటల్ సౌజన్యంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిర కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఐలయ్య ప్రారంభించారు.అనంతరం, ఇంజ మహేష్ ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ ఇంజ లక్ష్మి,ఉప సర్పంచ్, కల్లెం పాండరి, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇంజ నరేష్, మరియు మండలంలోని పలు గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి



**హాలియా, మేజర్ న్యూస్:** విద్యార్థులు మన సాంస్కృతి, సంప్రదాయాలపై అవగాహనతో ఉండాలని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నాబత్తుల శైలజ అన్నారు. శుక్రవారం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంప్రదాయాలైన ముగ్గులు వేయడం, పొంగల్ వండడం, భోగిమంటలు వేయడం, పతంగులు ఎగరవేయడం నిర్వహించి విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించారు. పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహా చారి, రవీంద్రాచారి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు పోలీస్ సూచనలు పాటించాలి




**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగకు ఆంధ్రా వెళ్లే వాహనదారులు పోలీసు సూచనలు పాటించాలని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తెలిపినారు. వాహనాల రద్దీ పునరుద్ధరణ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సూర్యాపేట రూరల్ పరిధి జాతీయరహదారి 65 పై మళ్లింపు చర్యలు తీసుకోవడం జరిగినది అని సిఐ తెలిపినారు. సంక్రాంతి పండుగకు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహనాలకు మార్గం చూపిస్తూ సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల వద్ద డైరెక్షన్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వాహనదారులు గమనించి వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం వెళ్లే వారు ఈ మార్గాన్ని అనుసరించాలి. వాహనాల రద్దీ పునరుద్ధరణ, ప్రమాదాల నివారణలో భాగంగా చర్యలు చేపట్టడం జరిగినది అని తెలిపారు.

# పెద్ద చెరువు పునరుద్ధరణకు శంకుస్థాపన



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపాలిటీ లోని పెద్దచెరువును అమృత్ 2.0నిధులతో పునరుద్ధరణకు శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, మార్కెట్ చైర్మన్ ఎల్సొజు ప్రవంతి,పట్టణ అధ్యక్షులు వీరేష్, 11వ వార్డు ఇంచార్జి ఎల్సొజు నరేష్,ఉప్పలయ్య, లింగయ్య, సోమయ్య, మోహన్, మల్లయ్య, రామచంద్రారెడ్డి, కిరణ్, లింగయ్య కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.5 లక్షల ఎల్వోసీ అందజేత



**నాగారం, మేజర్ న్యూస్:** కుమారుడి మరణాన్ని నిత్యం తలచుకుని తిని, తినక మానసిక ఆవేదనతో నిద్రలేమి తో ఇటీవల గుండెపోటుకు గురిఅయిన నాగారం మండల కేంద్రానికి చెందిన బొబ్బిలి వెంకటమ్మను వారి కుటుంబ సభ్యులతో కలిసి డిసెంబర్ 29న నిమ్స్ హాస్పిటల్ లో చేర్పించగా అన్ని పరీక్షలు నిర్వహించిన వైద్యులు స్టంట్ వేయడానికి ప్రయత్నం చేయగా విఫలం కావడం తో అత్యవసరంగా ఓపెన్ హార్ట్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు.వైద్యానికి ఆరోగ్యశ్రీ నుండి పోగా ఇంకా 2.5 లక్షలు అవసరం కాగా వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో రూ.2.5 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి నేడు స్వయంగా బొబ్బిలి వెంకటమ్మకే అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు జాజుల వీరయ్య మాట్లాడుతూ నాగారం గ్రామంలో విద్య,వైద్యంలో ఏ సమయంలో ఎవరికీ అవసరం వచ్చిన అందుబాటులో ఉండి గౌరవ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులు కోమటిరెడ్డి ద్వారా సహాయం అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు చిప్పలపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు తగ్గడంపై వైద్యాధికారులపై ఆగ్రహం

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య శాఖ పై సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో మండలాల వారీగా పి.ఎచ్.సి లు, పల్లె దవాఖాన లో జరిగే వైద్యం, ప్రసవాలు పై రివ్యూ చేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రభుత్వ దవాఖానాలో సాధారణ ప్రసవాల సంఖ్య ఎందుకు పెరగడం లేదని, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు ఉన్నాకూడా ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెలివరీలు జరగడం పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లె దవాఖాన లల్లో వైద్యులు సరిగా అందుబాటులో లేకపోవడం వలన మూతబడి ఉంటున్నాయని అన్నారు. అలా ఉన్న వారికి ఇప్పటి వరకు షోకాజ్ నోటీసులు ఇచ్చాం ఇకపై అలా చేస్తే నోటీసులు ఉండవని సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.కొన్ని దవాఖాన లో లేబర్ రూమ్ లు కేవలం నామమాత్రం గానే ఉన్నాయని, అలా ఉండటానికి వీలు లేదని, ప్రతి దవాఖానలో నార్మల్ డెలివరీలు చేయాలని, ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు .ప్రతి మంగళవారం ఆశ డే అని సమావేశాలు మాత్రమే పెడుతున్నారు, కాని క్షత్రస్థాయిలో వెళ్లడం లేదని, గ్రామాల నుండి గర్భిణిని స్త్రీ లు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారంటే ఆశాలు సరిగా పనిచేయడం లేదని అర్థంఅని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.ప్రతి నెల రివ్యూ చేపట్టడంజరుగుతుందన్నారు.పల్లె దవాఖానల్లో పేషెంట్లు తక్కువగా వస్తున్నారని, ఖాళీగా ఉన్న సమయంలో ప్రతి గర్భిణి స్త్రీ



ఇంటికి ఫోన్ చేసి వాళ్ళ కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వ ఆసుపత్రిలో సదు పాయాలపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని, ప్రైవేట్ ఆసుపత్రికి పంపడానికి వీలు లేదన్నారు.ఈ సమీక్ష సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి యశోద, వీణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్స్, ఎం.ఎల్ హెచ్ పి లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఆవాల వనిత



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరిం చుకొని సూర్యాపేట జిల్లా స్థాయి తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యా యుల అవార్డుల పురస్కార కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన అనంతారం మోడల్ స్కూల్ నుండి సివిక్స్ అధ్యాపకురాలు ఆవాల వనితా రాజారెడ్డిని ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసి పురస్కారం అందించడం జరిగింది. ఈ మేరకు శుక్రవారం మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు కలిసి ఉత్తమ అవార్డు గ్రహీత వనిత రెడ్డి ని ఘనంగా శాలు వాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాటాడుతూ మన పాఠశాల నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక పోవడం మన పాఠశాలకు గర్వకారణం అన్నారు. అనంతరం అవార్డు గ్రహీత వనిత రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితానికి చదివే శరణ్యమని విద్యార్థులు బాగాచదువుకోవాలి అన్నారు. మాఅమ్మ చనిపోతూ జీవితంలో ఎలాగైనా గవర్నమెంట్ ఉద్యోగం సాధించాలని అనడం జరిగిందని, ఆ మాటతోనే గవర్నమెంట్ ఉద్యోగం సాధించి ఇవాళ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మీ ముందు నిలబడి మాట్లాడుతున్నానని గర్వంగా ఉందని వెలుబుచ్చారు. ఈ అవార్డుతో నాకు ఇంకా ఎక్కువ బాధ్యతను పెంచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓటరు జాబితా పక్కాగా రూపొందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ఃఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావు లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. శుక్రవారం మోత్కూర్ మున్సిపల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 12వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్క ఓటు కూడా ఎంతో కీలకం అయినందున, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షంచాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. అదే సమయంలో బోగస్ ఓటర్లకు తావు లేకుండా క్షత్రస్థాయిలో నిశిత పరిశీలన



జరపాలని ఆదేశించారు. తప్పిదాలకు తావు కల్పిస్తే, సంబంధిత బూత్ లెవెల్ అధికారులను, సూపర్వైజర్లను, ఇతర అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. తుది జాబితా వెలువరించడానికి ముందే సవరించిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను ర్యాండమ్ గా చెక్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్, మేనేజర్, వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ ను సన్మానించిన ఉపాధ్యాయులు



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలంలోని రాఘవాపురం సర్పంచ్ దారావత్ చిరంజీవి ని రాఘవాపురం, జేత్య నాయక్ తండ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామ్ ధన్,శివ ప్రియాంక, సి ఆర్ పి జి సోమేశ్వర్ పంచాయతీ సెక్రటరీ సరిత,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న,రామ్మూర్తి కత్తి శీను,ధరావత్ నాగన్న,మదర్, గ్రామ యువజన నాయకులు,ప్రజలు, పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు



**వలిగొండ, మేజర్ న్యూస్ః** పట్టణ కేంద్రంలోని గాయత్రి హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. హ్యాపీ సంక్రాంతివరుస క్రమములో కూర్చున్నారు.ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ సంక్రాంతి అంటే సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారడం (సంక్రమణం), ముఖ్యంగా ధనూ రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర సమయం, దీనితో ఉత్తరాయణం మొదలవుతుంది; పండించిన ధాన్యం ఇంటికీ వచ్చేది కాబట్టీ,,రైతుల ఆనందాన్ని, కుటుంబ సభ్యుల సంతోషాన్ని, సంప్రదాయాలను తెలిపే ముఖ్యమైన తెలుగు పండుగ. దీనిని భోగి, సంక్రాంతి, కనుమ, అని మూడు రోజులు వైభవంగా జరుపుకుంటారు.పిల్లలకు, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో చైర్మెన్ తవటం నరహరి, పడమటి మురలీధర్ రెడ్డి, కొంతమ బిక్షపతి, పాలకూర్ల వెంకటే శం, బిమిడి కవిత, నవీన్ రెడ్డీ, సుదీర్, రమేష్స్వామి, సాయి పాల్గొన్నారు.

# క్రీడా అభివృద్ధి కొరకు అండగా ఉంటా: రామోజు రత్నాచారి



**మునుగోడు,మేజర్ న్యూస్:** విద్యార్థిని విద్యార్థుల క్రీడా అభివృద్ధి కొరకు అండగా ఉంటానని క్రీడా నిర్వాహకులు రామోజు రత్నాచారి అన్నారు.శుక్రవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగనీ పురస్కరించుకొని గ్రామానికి చెందిన క్రీడ నిర్వాహకులకు ఆయన జడ్పీహెచ్ఎస్ కొంపల్లి పాఠశాలలో గ్రామ యువకులకు వాలిబల్ క్రీడా పోటీలు నిర్వహించే సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థుల వినెక్స్ వాలీబాల్ నెట్, కాస్కో ట్యూబ్ లెస్ వాలీబాల్ ,రెండు నాలుగువేల రూపా యల విలువ గల వాలిబాల్ క్రీడా పరికరాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటనారాయణకి,విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్మ్కన వేణు కుమార్, జీడిమడ్ల వెంకటేష్, బోయపర్తి సంజీవ, చింతల శ్రీను, ఉపాధ్యాయు నాగమణి, స్వాతి, విశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడానికి టోర్నమెంట్లు



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**గుర్రంపోడ్ మండలం పరిధిలోని కాచారం గ్రామం లో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్రీడా పోటీలకు స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దలు హాజరయ్యారు.గ్రామ సర్పంచ్ మద్ది మాధవ రెడ్డి, ఉపసర్పంచ్ ఎండీ. నజీర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, బ్యాటింగ్ చేసి లాంఛనంగా టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఐకేపీ సెంటర్ నిర్వాహకులు జిల్లా యాదయ్య, సునీత పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని, యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు తవిటి నగేశ్, ఆంజనేయులు, చెగూరి కరుణాకర్, ప్రధాన ఆర్గనైజర్ వట్టి కోటి సతీశ్, నిర్వాహకులు శంకర్, కృష్ణ, నాళ్ల నాగయ్య, జోగు వెంకన్న, ఉదయ్,పాల్గొన్నారు.